# కర్నూలు | నంద్యాల ప్రభాత వార్త

8 అక్టోబరు, 2023 ఆదివారం పేజీలు 4


# క్రికెట్ బెట్టింగ్ జోలికివెళ్లితే కఠిన చర్యలు

## - జిల్లాలో క్రికెట్ బెట్టింగ్ నిర్మూలించేందుకు రంగం సిద్ధం

**నంద్యాల క్రైం, అక్టోబరు 7, ప్రభాతవార్త:** అమాయక ప్రజల యువకులను లక్ష్యంగా చేసుకొని ఎక్కువ డబ్బు సంపాదించ వచ్చని ఆశలు రేక్కెతేలా క్రికెట బెట్టింగ్ నిర్వహిస్తు అమాయకులను మోసం చేయాలని చూస్తే ఊరుకునేది లేదని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి హెచ్చరించారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఐసిసి క్రికెట్ ప్రపంచకప్ 2023 నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి విస్తృస్థాయి తనిఖీలు నిర్వహిస్తు నిఘా పెంచడం జరిగిందని ఎస్పీ తెలిపారు. అమాయకుల బలహీనతలను అసరగా చేసుకొని ఏవరైనా డబ్బు అశచూపించి క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడినా నిర్వహించినా ప్రొత్సహించినా ఉపేక్షించమని హెచ్చరించారు. ఏపీ జూద చట్టప్రకారం కేసులు నమోదుతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో ఎక్కడైనా క్రికెట్ బెట్టింగ్ జరుగుతున్నట్లు సమాచారం తెలిస్తే సదరు సమాచారాన్ని 100కు సమాచారం ఇవ్వాలని వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. శ్రమించకుండా వచ్చే నగదు వెనుక అనేక కష్టాలు, నష్టాలు దాగి వుంటాయని యువత గుర్తించుకోవాలని తెలిపారు. కేసుల్లో నిందితులుగా మారి జీవితాలు నాశనం చేసుకోవద్దని హితువు పలికారు. తమ తల్లిదండ్రుల కోసం ఉన్నతంగా బ్రతకాలని, బెట్టింగ్ రాయుళ్ళ వలలో పడకుండా అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు.


**జిల్లా పోలీస్ కార్యాలయంలో మొబైల్ రికవరీ మేళా :** ఆంధ్ర ప్రదేశ్ డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి అదేశాల మేరకు కర్నూలు రేంజ్ డిఐజి సెంథిల్‌కుమార్ పర్యవేక్షణలో ఎస్పీ రఘువీర్‌రెడ్డి అధ్వర్యంలో ప్రజలు పొగొట్టుకున్న మొబైల్ రికవరీ చేయడం జరిగిందని నేడు మొబైల్ మేళా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు.



2లో

# బాబాయో నకిలీ రిజిస్ట్రేషన్లు





: ప్యాపిలిలో దొంగ సంతకాలతో రిజిస్ట్రేషన్లు

: వేలాది రూపాయలకు పాత స్టాంపుల విక్రయాలు

: సబ్‌రిజిస్ట్రార్ల చేతివాటం..రెండు నెలలకే బదిలీపై వెళ్ళడం

దొంగ రిజిస్ట్రేషన్లకు రూ50వేలు వసూలు

: పంచాయితీ కార్యదర్శి పోర్జరీ సంతకంతో రిజిస్ట్రేషన్

పోలీసుస్టేషన్‌లో పిర్యాదు చేసిన స్థల యజమాని

2లో

**ప్యాపిలి అక్టోబరు 7 ప్రభాతవార్త :** ప్రజల ఆస్తులకు చట్టబద్ధమైన హక్కును కల్పించడం కోసం రిజిస్ట్రార్ కార్యాలయాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ప్రభుత్వం నిర్ధేశించిన ఆస్తుల మార్కెట్ విలువలపై నిర్ణీతమైన రుసుంను చెల్లించిన తరువాత సబ్‌రిజిస్ట్రార్ ఆస్తుల డాక్యుమెంట్లు పరిశీలించి రిజిస్ట్రేషన్ చేయడం సహజం. అంతే కాకుండ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలోని ప్రాంతాలలో ఉన్న ప్రభుత్వ, అసైన్డ్, దేవాదాయ భూముల వివరాలు ఉంటాయి. రిజిస్ట్రేషన్ అయ్యే ఆస్తులకు, భూములకు మాత్రమే రిజిస్ట్రేషన్ చేయాలి. ప్రజల ఆస్తులకు హక్కును కల్పించాల్సిన సబ్‌రిజిస్ట్రార్‌లు ముడుపులు, మాముళ్లకు అలవాటు పడి నకిలీ సంతకాలతో వచ్చిన డాక్యుమెంట్లను పరిశీలించకుండ వేలాది రూపాయలను తీసుకుని రిజిస్ట్రేషస్లు చేస్తూ చేతివాటాన్ని ప్రదర్శిస్తున్నారు. గ్రామ పంచాయితీ కార్యదర్శి సంతకాన్ని పోర్జరీ చేసి దొంగ రిజిస్ట్రేషన్ చేసిన ప్యాపిలి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో జరుగుతున్న దోపిడి పర్వాలపై ప్రభాతవార్త కథనం. నకిలీ రిజిస్ట్రేషన్లకు ప్యాపిలి రిజిస్ట్రార్ కార్యాలయం నిలయంగా మారింది. మండల పరిధిలోని వెంగళాంపల్లె గ్రామంలో 1572ఎ పట్టా స్థలంలో 16 సెంట్ల స్థలాన్ని గ్రామ పంచాయితీ కార్యదర్శి సంతకాన్ని పోర్జరీ చేసి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించారు. పోలం యజమాని 16సెంట్ల స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేసుకోవడం కోసం తీసిన ఈసిలో వేరేవారికి రిజిస్ట్రేషన్ అయినట్లు బహిర్గతం కావడంతో అతను స్థానిక పోలీసుస్టేషన్‌లో పిర్యాదు చేశారు. గ్రామాలలో స్థలానికి సంబంధించి గ్రామ పంచాయితీ కార్యదర్శి సంతకం చేస్తేనే రిజిస్ట్రేషన్ చేస్తారు. అయితే తమ సంతకాన్ని పోర్జరీ చేసి సబ్ రిజిస్ట్రార్ సహకారంతో దొంగ రిజిస్ట్రేషన్ చేశారని పంచాయితీ కార్యదర్శి కూడ స్థానిక పోలీసుస్టేషన్‌లో పిర్యాదు చేశారు. అదే విధంగా కొత్తకోట గ్రామానికి చెందిన 3732 సర్వే నెంబరు పోలంలో 21 సెంట్లు దొంగ రిజిస్ట్రేషన్లు చేసినట్లు బయటపడ్డాయి. ప్యాపిలి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో దొంగ రిజిస్ట్రేషన్లు చేస్తున్నారని, సబ్‌రిజిస్ట్రార్ చేయితడిపితే చాలు డాక్యుమెంట్లను పరిశీలించకుండనే దళారుల సహకారంతో రిజిస్ట్రేషన్లు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

# రైతుల కష్టం పందుల పాలు...

## - పందుల దాడితో తీవ్రంగా నష్టపోతున్న రైతన్నలు





**గడివేముల, అక్టోబర్07, ప్రభాతవార్త ;** రైతులు వేసిన పంటలపై పందులు గుంపులు గుంపులుగా చేరి పంటలను ధ్వంసం చేస్తున్నాయి. కొద్ది రోజులైతే పంట చేతికొస్తుందని ఆశగా ఎదురుచూస్తున్న రైతులకు పందులు కీన్నరు మిగుల్చుతున్నాయి. పందుల దాడిలో మొక్కజొన్న పంట ద్వంసమైన సంఘటన మండలకేంద్రమైన గడివేములలో శనివారంనాడు చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన షేక్‌మహ్మద్ హుసేన్ తనకున్న ఆరు ఎకరాల పొలంలో మొక్కజొన్న పంటను సాగు చేశారు. ఎకరం భూమిలో మొక్కజొన్న పంట పందులు స్వైర్య విహారం చేసి పూర్తిగా ధ్వంసం చేశాయి. చేతికి వచ్చే పంట నేలపాలు కావడంతో రైతు మహ్మద్‌హుసేన్ బోరుమనంటున్నాడు. మరో 20, 25 రోజుల్లో కోతకు వచ్చే దశలో ఉన్న మొకకజొన్న చేనులో పందులు పడి మొత్తం నాశనం చేశాయని, ఎకరాకు 30 క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చేదని, ఇప్పుడది 5 క్వింటాళ్లు కూడా వచ్చే పరిసితి లేదని బాధితా రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. వర్షాభావం కారణఁగా నీటి సౌకర్యం ఉన్న చోటనే మొక్కజొన్న వేశామని, దీంతో పందులు గ్రామ సమీపంలో ఏరియాలో వేసిన చేనులో పడి నాశనం చేశాయని తెలిపాడు. పందుల నిర్వాహకులలకు పలుమార్లు హెచ్చరించినా అవేమి పట్టించుకోకుండా పొలాల్లో పందులను విడుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి గ్రామ రైతులకు పందుల బెడద నుంచి కాపాడాలని కోరుతున్నారు.

# అప్పుల బాధ తాళలేక రైతు మృతి



**ఆలూరు, అక్టోబరు 7, ప్రభాతవార్త :** మండల పరిధిలోని అంగస్కల్ గ్రామంలో శనివారం అప్పుల బాధ తాళలేక రైతు నేశే జయరాముడు(55) పొలంలో చెట్టుకు తన లుంగీ(పంచ)తో ఉరి వేసుకుని మృతిచెందిన సంఘటన చోటు చేసుకుంది. బంధువులు తెలిపిన వివరాల మేరకు మృతుడికి 4ఎకరాలు సొంత పొలంతో పాటు 10ఎకరాలు కౌలుకు తీసుకుని జీవనం సాగిస్తున్నాడు. గత ఐదేళ్ల నుండి పంటలు రూ.15లక్షలు అప్పులు చేసుకున్నట్లు తెలిపారు. రెండ్రోజుల క్రితం ఆలూరు కెడిసిసి బ్యాంకు వారు రూ.6లక్షలు అప్పు చెల్లించాలని నోటీసు పంపినట్లు తెలిపారు. ఈ అప్పులు ఎలా తీర్చాలో తెలియక శుక్రవారం రాత్రి భార్య ఉచ్చీరమ్మతో దేవాలయానికి భజన చేసేందుకు వెళుతున్నానంటూ వెళ్లిన భర్త తిరిగి ఇంటికి రాలేదన్నారు. శనివారం ఉదయం బహిర్భూమికి వెళ్లిన మహిళలు గుర్తించి జయరాముడు చెట్టుకు ఉరి వేసుకున్నట్లు కుటుంబీకులకు తెలిపారు. మృతునికి భార్య ఉచ్చీరమ్మ, 6మంది కూతుళ్ల ఉన్నారు. ఇంటి పెద్దదిక్కు మృతిచెందడంతో తల్లి, కూతుళ్ల ఏడుపులను చూసి గ్రామస్తులు కంటతడి పెట్టారు. ప్రభుత్వం భాదిత కుటుంబానికి రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇచ్చి కుటుంబాన్ని అన్నివిధాల ఆదుకోవాలని రైతుసంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశులు, మండల కార్యదర్శి ఈరన్న, సిపిఎం నాయకులు కెపి నారాయణస్వామి, షాకీర్‌లు డిమాండ్ చేశారు.

# పగిడ్యాల కస్తూర్భాపాఠశాలలో పాముకాటుకు గురైన వంట మనిషి

## - కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నాగేషమ్మ



**పగిడ్యాల, అక్టోబరు 7, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పగిడ్యాల కస్తూర్భా పాఠశాలలో వంటమనిషిగా పనిచేస్తున్న బాసపోగు నాగశేషమ్మ శుక్రవారం రాత్రి పాముకాటుకు గురైంది. ఇంటికి వచ్చి పాఠశాలలోని బాలికలకు భోజన తయారు చేసి అందరు భోజనం చేసిన అనంతరం నాగ శేషమ ్మ పనిపూర్తిచేసుకుని ఇంటికి బయలుదేరింది. పాఠశాల ప్రధాన ముఖద్వారం దాటుతున్ననేపథ్యంలో నాగశేషమ్మ కుడికాలు పాదంవద్ద పాము కాటువేసింది. వెంటనే కాలుకు చుట్టుకున్న పామును కాలుచెప్పుతో విసిరివేసింది. కాలుకు పాముకాట్లుపడినచోట రక్తం మరకలు అయ్యాయి. రాత్రి ఏపాము కరిచింది గుర్తించలేకపోయాననీనాగశేషమ్మ తెలిపారు. ఇంటికి వచ్చి కుటుంబసభ్యులకు విషయం చెప్పడంతో ఆటోలో నందికొట్కూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స చేసిన అనంతరం వైద్యుల సూచనల మేరకు 108లో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కస్తూర్భా పాఠశాల ప్రిన్సిపాల్ ఉష ఆసుపత్రికి వెళ్లి పరమార్శించి ఆరోగ్యవిషయాలపై ఆరాతీశారు. తెలిసిన వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నాగశేషమ్మ ఆరోగ్యం బాగానే వుందని కుటుంబసభ్యులు తెలిపారు.

# శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి ఆలయానికి రూ.1.99లక్షల ఆదాయం

## - 14 నుండి 23వ వరకు శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దసరా శరన్నవరాత్రుల మహోత్సవాలు

**బేతంచెర్ల, అక్టోబర్7, ప్రభాతవార్త:** ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి దేవస్థానానికి శనివారం రూ.1,99,915ల ఆదాయం చేకూరినట్లు ఈవో పాండురంగారెడ్డి, చైర్మన్ బి.సీతారామచంద్రుడులు తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి, శ్రీ మహాలక్ష్మి అమ్మవార్లను దర్శించుకుని వివిధ రూపాల్లో మొక్కులు చెల్లించుకున్నారు. ఇందులో భాగంగా భక్తులు కేశఖండన, స్వామివారి వివిధ సేవలు, దర్శనం టికెట్ల విక్రయంతోపాటు లడ్డూ ప్రసాదాల విక్రయం, వసతి గదుల అద్దెల ద్వారా ఈ మొత్తం చేకూరినట్లు వారు తెలిపారు. శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దసరా శరన్నవరాత్రుల మహోత్సవాలు ఈనెల 14వ తేది నుండి 23వ తేది వరకు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. భక్తులు విరివిగా పాల్గొని వివిధ రూపాల్లో అమ్మవారి దర్శనాన్ని దర్శించుకుని స్వామిఅమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని వారు కోరారు. స్వామివారి దర్శనార్థం వచ్చే భక్తులు కోవిడ్ నిబంధనలు పాటించాలని ఈవో కోరారు.

# ఈవీఎంలను జాగ్రత్తగా పరీక్షించండి - జేసీ ఎన్.మౌర్య



**కర్నూలు, అక్టోబర్ 07, ప్రభాతవార్త :** ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా పకడ్బందీగా యాక్సెప్టెన్స్ టెస్ట్ కార్యక్రమం నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ మురళి ని జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య అదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ లోని ఈవిఎం గోడౌన్ లో బెల్ ఇంజినీర్లచే నిర్వహిస్తున్న యాక్సెప్టెన్స్ టెస్ట్ ప్రొసీజర్ ను జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ కర్నూలు జిల్లాకి కేటాయించబడి కొత్తగా వచ్చిన 7,020 బ్యాలెట్ యూనిట్లు, 5,460 కంట్రోల్ యూనిట్ లను ఈవిఎం గోడౌన్ లో భద్రపరచి బెల్ ఇంజనీర్ల ద్వారా యాక్సెప్టెన్స్ టెస్ట్ ప్రొసీజర్ నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం మొత్తం ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా పకడ్బందీగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ మురళి ని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ మురళి, బెల్ ఇంజనీర్లు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో మళ్లీ జగనన్ననే సీఎం చేసుకుందాం

- రాజకీయం కొత్తేమికాదు - చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డి
- ప్రజల కోసం,కుటుంబం కోసం రాజకీయ ప్రవేశం
- జగన్,కాటసానులకు తోడుగా చల్లా కుటుంబం నడుస్తుంది
- చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డి

2లో



**అవుకు, అక్టోబర్7, ప్రభాతవార్త:** అవుకు పట్టణంలోని గాయత్రి రైస్ మిల్ ఆవరణంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకే కావాలనే కార్యక్రమం పై అవుకు మండల వైసీపీ కార్యకర్తల సమావేశాన్ని బనగానపల్లె శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ నాలుగున్నర సంవత్సరాల కాలంలో వైసీపీ ప్రభుత్వంలో ఏయే సంక్షేమ పథకాలు లబ్ధి చేకూరాయో మండల వైసీపీ కన్వీనర్, గ్రామ సచివాలయ కన్వీనర్లతో, వలంటీర్లు, గృహసారథులతో కలిసి ఇంటింటికి వెళ్లి వివరించాలని జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి అయితే రాజకీయాలకు, కులాలకు, మతాలకు అతీతంగా అర్హులైన వారికి సంక్షేమ ఫలాలు అందాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చేసుకోవడానికి వైసీపీ నాయకులు, కార్యకర్తలు సిద్ధం కావాలని వైసీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అవుకు మండల వైసీపీ ముఖ్యనాయకులు చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ నాకు రాజకీయాలు కొత్తేమికాదని దివంగతనేత చల్లా రామకృష్ణారెడ్డి డోన్ మరియు పాణ్యం నియోజకవర్గాల్లో పోటీచేసినప్పుడు నేను ప్రచారం చేశానని తెలియజేశారు. మా తండ్రి చల్లా రామకృష్ణారెడ్డి సమయంలోనే రాజకీయ ప్రవేశం చేశానని తెలియజేశారు. ఇప్పుడు ప్రజల కోసం, కుటుంబం కోసం రాజకీయ ప్రవేశం చేస్తున్నానని ఆయన తెలియజేశారు. జగన్‌మోహన్‌రెడ్డి మా తండ్రి దివంగతనేత చల్లా రామకృష్ణారెడ్డి మరణానంతరం మా కుటుంబానికి తోడుగా ఉంటానని చెప్పి ఎమ్మెల్సీ పదవిని చల్లా భగీరథరెడ్డికి ఇచ్చారని అనంతరం చల్లా భగీరథరెడ్డి మరణానంతరం మా కుటుంబానికి తోడుగా ఉంటానని హామీ ఇచ్చారని తెలియజేశారు. అదే విధంగా ఆయన గెలుపు కోసం నిరంతరం కృషి చేస్తామని ఆయన తెలియజేశారు. జీవితాంతం జగన్‌మోహన్‌రెడ్డి మరియు కాటసాని కుటుంబాల వెంట నడుస్తామని ఆయన స్పష్టం చేశారు.

# రాష్ట్ర భవిష్యత్తు కోసం బాబు రావాలి



**చాగలమర్రి, అక్టోబర్7, ప్రభాతవార్త:** రాష్ట్రం మరోమారు అభివృద్ధి చెంది యువత భవిష్యత్ కోసం నిత్యం తపించే చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా బయటకురావాలని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ పేర్కొన్నారు. శనివారం మండలంలోని నేలంపాడు గ్రామంలో బాబుతో నేను అనే కార్యక్రమాన్ని గ్రామ టీడీపీ నాయకుడు వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి భూమా అఖిలప్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిలప్రియ ఇంటింటికి తిరిగి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌కు సంబంధించిన కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. అనంతరం రాత్రి 7గంటలకు కాంతి క్రాంతి కార్యక్రమంలో భాగంగా కొవ్వొత్తులు, కాగడాలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏ తప్పు చేయని చంద్రబాబును జైలులో ఉంచారని లక్ష కోట్ల అవినీతితో ఉమ్మడి రాష్ట్రాన్ని దోచేసి 16నెలలు జైలులో ఉన్న జగన్‌మోహన్‌రెడ్డి అవినీతి బురదలో నిండా మునిగి ఆ బురదను అందరికి అంటించాలని చూస్తున్నారని విమర్శించారు. చంద్రబాబును ఎన్ని విధాలుగా ఇబ్బందులు పెట్టాలని చూసినా, ఎన్ని కష్టాలు పెట్టాలని చూసినా కూడా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎక్కడ కూడా భయభ్రాంతులకు గురికాకుండా చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ను ఎప్పటికప్పుడు ఖండిస్తున్నరన్నారు. చంద్రబాబును అరెస్ట్ చేస్తే టీడీపీ నాయకులు భయపడి ఇళ్లల్లో దాక్కుంటారని ఈ ప్రభుత్వం భావిస్తుందని అలాంటిదేమి జరగదన్నారు. నాయకులు, కార్యకర్తలందరూ దీక్షలు చేస్తూ పార్టీ కోసం సైనికుల్లా పనిచేస్తున్నరన్నారు. మరల లోకేశ్ బాబును నాయకులను, కార్యకర్తలను ఇబ్బందులు పెట్టాలని చూస్తే వారి ఎమ్మెల్యేల ఇళ్ల వద్ద ధర్నాలు చేస్తామన్నారు. రాష్ట్రంలో యువతకు ఉద్యోగావకాశాలు కలిపంచాలంటే ప్రజలందరు టీడీపీని ఆదరించి చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసేంతవరకు పోరాటం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ నరసింహారెడ్డి, టీడీపీ రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు ఎంఎస్ అన్సర్ బాషా, టీడీపీ నాయకులు వెంకట్రామిరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, చిన్న లక్ష్మిరెడ్డి, సత్యనారాయణ, లక్ష్మిరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, సంజీవరెడ్డి, ఓబులేసు, సురేష్‌కుమార్‌రెడ్డి, కొలిమి ఉసేన్‌వలి, అనిఫ్, నాగూర్, అజీమ్, గఫార్ తదితరులు పాల్గొన్నారు.

# ఓర్వకల్ మెగా ఇండస్ట్రీయల్ హబ్‌ను త్వరగా పూర్తి






**కర్నూలుకలెక్టరేట్, అక్టోబర్7, ప్రభాతవార్త:** పరిశ్రమలు మరియు వాణిజ్యశాఖ సెక్రటరీ ఎన్.యువరాజు కర్నూలులో జిల్లాలో రెండు రోజుల పర్యటనలో భాగంగా శుక్ర, శనివారాల్లో ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓర్వకల్ మెగా ఇండస్ట్రీయల్‌హబ్‌కు నీటి సరఫరా పథకంలో భాగమైన ముచ్చుమర్రి దగ్గర నిర్మించబోయే ఇంటెక్‌వెల్ పైపులైన్ నిర్మాణం, ఎన్ఐసీడీసీకి కేటాయించిన భూములను ఓర్వకల్ మెగా ఇండస్ట్రీయల్‌హబ్‌కు కేటాయించిన భూములను, మౌలిక వసతులను పరిశీలించడం జరిగింది. అన్ని పనులను ప్రాధాన్యత క్రమంలో త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించడమైంది. జయరాజ్ ఇస్పాత్ లిమిటెడ్ నిర్మాణ పనులను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ రాష్ట్ర, జిల్లాస్థాయి అధికారులు, జిల్లా పరిశ్రమలశాఖ అధికారులు, కంపెనీ ప్రతినిధులు మరియు ప్రాజెక్ట్ మానిటరింగ్ అధికారులు పాల్గొన్నారు. అలాగే కర్నూలు ఎయిర్‌పోర్ట్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.

# కృష్ణజాలాల పంపిణిలో.. రాయలసీమకు అన్యాయం

## - కేసిఆర్‌ను ప్రశ్నించే ధైర్యం, కేంద్రాన్ని నిలదీసే దమ్ము రెండు వైసీపీ ప్రభుత్వానికి లేవు.



**కర్నూలు న్యూసిటీ, అక్టోబరు 7, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రిగా జగన్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి నేటి వరకు కృష్ణ జలాల పంపిణిపై ఏనాడు కేంద్ర ప్రభుత్వాని న్ని సంప్రదించలేదు. న్యాయమైన వాట కావాలని అడిగిన పాపాన పోలేదు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు 2015లో తీసుకున్న నిర్ణయాన్ని అమలు చేయని కేంద్ర ప్రభుత్వం దృష్టికి జగన్‌రెడ్డి తీసుకెళ్లిందని కర్నూలు తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో సోమిశెట్టి వెంకటేశ్వర్లు, గౌరు వెంకటరెడ్డి, మల్లెల రాజశేఖర్ గౌడ్, బివి జయనాగేశ్వర్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు యాదవ్, బీద రవిచంద్రాలతో మీడియాతో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్రయాదవ్ మాట్లాడారు. తాను రాయలసీమ సింహం, పులి అని జగన్ చెప్పుకుంటుంటే చంద్రబాబునాయుడు రాయలసీమ ద్రోహి అని వైసీపీ మాట్లాడుతూ కృష్ణ జలాల అంశం ఒక్కటి నిర్ణయించిదా సింహం ఏవరో? సీమ ద్రోహి ఏవరో కృష్ణ మిగులు జలాలపై హక్కుకోరబోమని బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్‌కు వైయస్ రాజశేఖర్‌రెడ్డి 2005లో రాసి ఇచ్చారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా 2015లో కృష్ణ మిగులు జలాల కోసం పోరాటాలు చేశారు. రాష్ట్ర హక్కులపై ప్రశ్నిస్తే జగన్ బట్టలు కేసిఆర్ విప్పడం ఖాయన్నారు. జగన్‌రెడ్డి ఢిల్లీ టూర్ ఎందుకో స్పష్టం చేయాలని, మెగా ఇం జనీరింగ్‌కు బిల్లు చెల్లిస్తే తెలంగాణ ఎన్నికలకు ఆ యనకు ఉపయోగపడుతుందని బిల్లులు ఇవ్వాలని నిసిగ్గుగా కోరుతున్నారు. తెలంగాణకు వ్యతిరేకంగా ఒక్కమాటైనా జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతున్నారా కాంట్రాక్టుల పేరుతో దోచుకుతినడానికే జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చారని పేర్కొన్నారు.

# చంద్రబాబు పై ఆధారాలు నిరూపించలేక వైసీపీ ప్రభుత్వం దుష్ప్రచారానికి పాల్పడుతుంది

**- మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి**

**బనగానపల్లెరూరల్, అక్టోబర్7, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి శనివారం విలేకరులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడును ఈ వైసీపీ ప్రభుత్వం అలాగే సీఐడీ అధికారులు స్కిల్‌డెవలప్‌మెం ట్‌లో అవినీతి జరిగిందని మొదట రూ.3,300కోట్లు అవినీతి జరిగిందని పత్రికలకు తెలియజేశారన్నారు. ఈ మేరకు న్యాయస్థానాల్లో విచారణ జరిగే సమయంలో రూ.3,300కోట్లు కాదు కేవలం రూ.371కోట్లు అని చెప్పడం జరిగిందన్నారు. రూ.371కోట్లు అవినీతి జరిగినప్పుడు సంబంధించిన సీఐడీ అధికారులు నారా చంద్రబాబు నాయుడు రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉండగా ఆయనను ఈ డబ్బులు ఎక్కడ దాచారని ప్రశ్నించడం చాలా దారుణమన్నారు. వారి దగ్గర సాక్ష్యాధారాలు ఉంటేనే అరెస్ట్ చేయాలి కాని ఎలాంటి ఆధారాలు లేకున్నా కూడా ఎఫ్ఐఆర్‌లో



పేరు ఏ సాక్ష్యాధారాలతో చేర్చి కేసు నమోదు చేశారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బొబ్బల గోపాల్‌రెడ్డి, బనగానపల్లె నియోజకవర్గం ముస్లిం మైనార్టీ అధ్యక్షులు రాయలసీమ సలాం, పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్, బీసీ మదనభూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పత్తికొండలో పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలిస్తున్న ఆర్‌జేడీ



**పత్తికొండ, అక్టోబర్7, ప్రభాతవార్త:** పత్తికొండ పట్టణంలోని కర్నూలు రోడ్డు, రాతన రోడ్డులో, హోసూరు దగ్గర పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటుకు స్థలాలను పాటిటెక్నిక్ కళాశాలల ఆర్‌జేడీ శనివారం పరిశీలించారు. స్థానిక ఎమ్మెల్యే శ్రీదేవి చొరవతో పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించి వచ్చే విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆర్‌జేడీ తెలియజేశారు. స్థానిక ఎమ్మెల్యే చొరవతో పాలిటెక్నిక్ కళాశాలను త్వరగా పూర్తిచేసేలా సంబంధిత అధికారులు చొరవ చూపాలన్నారు. ఈ స్థల పరిశీలనలో ఎంపిపి నారాయణదాస్, పత్తికొండ ఎంపిటిసి-2 నీలకంఠ, అధికారులతోపాటు ఇతర ప్రజాప్రతినిధులు, సర్వేయర్ బీరప్ప పాల్గొన్నారు.

## 'అల్ట్రాటెక్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు'



**కొలిమిగుండ్ల, అక్టోబరు 7, ప్రభాతవార్త :** మండలంలోని అంకిరెడ్డిపల్లె, కొలిమిగుండ్ల జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలల్లో అల్ట్రాటెక్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహించినట్లు అల్ట్రాటెక్ అధికారి జె.రంగకుమార్ శనివారం వెల్లడించారు. పర్యావరణ పరిరక్షణ, రోడ్డు భద్రతా తదితర అంశాలపై విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. జానపద కళాకారుల చేత కళాజాత బృందం సభ్యులు విద్యార్థులకు పాటల రూపంలో పర్యావరణ రక్షణ, రోడ్డు భద్రత ప్రమాణాలు అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాలసుబ్బారెడ్డి, పద్మజ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, అల్ట్రాటెక్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## కాంతితో క్రాంతి కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ శ్రేణులు



**బేతంచెర్ల, అక్టోబర్7, ప్రభాతవార్త:** మండలంలోని టీడీపీ శ్రేణులు టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ కాంతితో క్రాంతి కార్యక్రమం చేయాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్, చంద్రబాబు సతీమణి భువనేశ్వరిల పిలుపు మేరకు శనివారం రాత్రి 7 గంటలకు ఇళ్లల్లోని లైట్లను ఆఫ్‌చేసి కొవ్వొత్తులు వెలిగించి సెల్‌ఫోన్ లైట్ల ద్వారా మద్దతును తెలియజేశారు. మండల పరిధిలోని రుద్రవరం గ్రామంలో టీడీపీ యువకులు, వినూత్నంగా బాబుతో నేను వచ్చే విధంగా కొవ్వొత్తులను వెలిగించి నిరసన తెలియజేయడం జరిగింది. అలాగే మండల కన్వీనర్ యల్ల నాగయ్య, పోలూరు రాఘవరెడ్డి, మాజీ ఎంపిటిసి జాకీరుల్లాబేగ్, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరి, ఇతర టీడీపీ నాయకులు వారి వారి ఇళ్లల్లో లైట్లను ఆఫ్‌చేసి కొవ్వొత్తులు వెలిగించి కాంతితో క్రాంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే పలు గ్రామాల్లోను కార్యకర్తలు, నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## 'పేద ప్రజల ఆరోగ్య పరిక్షణకు కృషి - జడ్పీచైర్మేన్'



**కొలిమిగుండ్ల, అక్టోబరు 7, ప్రభాతవార్త :** పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక కృషి చేస్తున్నారని ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మేన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని కమ్మవారిపల్లె గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్షా కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కొండయ్య, పెద్దవెంతుర్ల సర్పంచ్ పద్మాంజలి ఆధ్వర్యంలో అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుండి పెద్ద ఎత్తున స్పందన లభించింది. గ్రామంలో పెద్ద ఎత్తున రోగులకు వైద్య పరిక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. మరోవైపు పలువురు లబ్దిదారులకు జడ్పీచైర్మేన్ ఎర్రబోతుల చేతుల మీదుగా కంటి అద్దాలను పంపిణీ చేశారు. ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా గ్రామాల్లో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్షా కార్యక్రమాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జడ్పీచైర్మేన్ ఎర్రబోతుల పాపిరెడ్డి కోరారు. ముఖ్యమంత్రి జగన్ అధికారం చేపట్టిన రోజు నుండి వైద్యంతో పాటు విద్యకు అధిక ప్రాధాన్యత నిస్తున్నారని అన్నారు. పేద ప్రజలకు సైతం కార్పోరేట్ ఆసుపత్రుల్లో వైద్య సేవలు అందిస్తున్న ఘనత మన జగనన్నకే దక్కుతుందని జడ్పీచైర్మేన్ అన్నారు. అనంతరం ఆయన శిభిరంలో వైద్య పరిక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ అంబటి గుర్విరెడ్డి, ఎంపిడిఓ ప్రసాదరెడ్డి, డా.రాజ్‌కుమార్, పంచ్యాతీ కార్యదర్శి బాస్కరరావు, వైసీపీ నాయకులు సత్యాల్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంపన్న భారతదేశం కోసం ప్రతిజ్ఞ చేద్దాం



**ఆదోనిలీగల్, అక్టోబర్07, ప్రభాతవార్త ;** ప్రధానమంత్రి పిలుపులో భాగంగా సంపన్న భారతదేశం కోసం ప్రతిఒక్కరూ బాధ్యతగా ప్రతిజ్ఞ చేద్దామని, భారతదేశ అభివృద్ధికి, యువతలో దాగి ఉన్న ప్రతిభ వెలుగులోకి తీసుకొద్దామని మున్సిపల్ పాఠశాల హెచ్‌ఎం మల్లికార్జున అన్నారు. ఈ మేరకు శనివారం ఆయన ప్రధాని నరేంద్రమోదీ సంపన్న భారతదేశం కోసం విడుదల చేసిన ఐదు ప్రతిజ్ఞలను విద్యార్థులకు తెలియజేస్తూ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి చెందిన భారతదేశం యొక్క భారీ తీర్మానం, బానిసత్వం నుంచి విముక్తి, మన వారసత్వం పట్లగర్వం, సంఘీభావాన్ని బలోపేతం చేయడం, కర్తవ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. ప్రతి విద్యార్థి వీటిని ఆచరించాలన్నారు. భారతదేశ అభివృద్ధిలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## లాడ్జి యజమానులతో సమీక్ష డిఎస్పీ మహేశ్వర్‌రెడ్డి



**మహానంది, అక్టోబరు 7, ప్రభాతవార్త:** మహానంది పోలీస్‌స్టేషన్ నందు నంద్యాల డిఎస్పీ మహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో లాడ్జి యజమానులతో సమావేశం నిర్వహించారు. మహానంది క్షేత్ర పరిసర ప్రాంతాల్లో లాడ్జి యజమానులు క్షేత్రానికి వచ్చే భక్తులపట్ల మర్యాదగా వ్యవహరించాలని, క్షేత్రంలో మంచి అహ్లాదవాతావరణానికి సహకరించాలన్నారు. రద్దీ రోజుల్లో లాడ్జి యజమానులు ధరలు నియంత్రణలో ఉండాలని సూచించారు. లాడ్జిల్లో ఎలాంటి అసాంఘీక కార్యక్రమాలు నిర్వహించకుండా ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, లాడ్జి యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## బాబాయో నకిలీ రిజిస్ట్రేషన్లు

(మొదటి పేజీ తరువాయి)

**పాత రిజిస్టర్ స్టాంపులకు వేలాది రూపాయలు:** రాష్ట్రంలో ఎక్కడ దొరకని పాత సంవత్సరాలకు చెందిన స్టాంపులు ప్యాపిలిలో సులభంగా దొరుకుతాయని నానుడి. ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఎవ్వరికైనా పాత స్టాంపులు కావాలంటే ప్యాపిలిలో దొరుకుతాయని టక్కున చెపుతారు. పాత స్టాంపులు కావాలంటే వేలాది రూపాయలను సమర్పించాల్సిందే. పాత రిజిస్ట్రేషన్ స్టాంపులకు రూ50వేల నుండి రూ70వేల వరకు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ప్యాపిలి పట్టణంలో స్టాంపులను విక్రయించే వారే పాత స్టాంపులను నిల్వ ఉంచి అవసరమైన వారికి వేలాది రూపాయలకు అమ్మి సోమ్ము చేసుకుంటున్నారు. స్థిరాస్తుల రికార్డులను పరిశీలించి రిజిస్ట్రేషన్లు చేయాల్సిన అధికారులు మాత్రం కాసులకు కక్కుర్తి పడి బోగస్ సంతకాలతో సృష్టించిన డాకు ‍్యమెంట్లను పరిశీలించకుండనే రిజిస్ట్రేషన్లు చేసి వివాదాలను సృష్టిస్తున్నారు. ప్యాపిలి రిజిస్ట్రార్ కార్యాలయంలో డాక్యుమెంట్ రైటర్ల ద్వార బోగస్ రిజిస్ట్రేషన్లు సాగుతున్నట్లు వినికిడి. ప్యాపిలి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం అక్రమాలకు నిలయంగా మారిపోయిందనే విమర్శలు ఉన్నాయి. సబ్‌రిజిస్ట్రార్ రెండు నెలలు పని చేయడం వేలాది రూపాయలను అక్రమంగా వసూలు చేసుకుని బదిలీపై వెళ్లడం అనవాయితీగా మారిందని కార్యాలయ సిబ్బంది గుసగుసలాడుతున్నారు. దోంగ రిజిస్ట్రేషన్లు చేయడానికి రూ50వేల రూపాయలకు పైగా సమర్పిస్తే యదేచ్ఛగా చేస్తారనే ఆరోపణలు ఉన్నాయి. ప్రజల ఆస్తులకు చట్టబద్దమైన హక్కును కల్పించాల్సిన సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు ప్రజల ఆస్తులకు భంగం కలిగించే విధంగా పని చేయడం దారుణం. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి అక్రమాలకు అలవాలంగా మారిన సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో తనిఖీలు నిర్వహించి సంబంధించిన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు.

## క్రికెట్ బెట్టింగ్ జోలికివెళ్లితే కఠిన చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

నంద్యాల జిల్లాలో మొబైల్ పొగొట్టుకున్న వ్యక్తులు, మరియు వాట్సాప్ యాప్‌లో అప్లయి చేసుకున్న వారు అధార్‌కార్డుతో పాటు ధృవపత్రాలు తీసుకొని ఎస్పీ కార్యాలయానికి 8.30 గంటలకు చేరుకోవాలని తెలిపారు. ఇప్పటికే రికవరీ అయిన మొబైల్‌కు సంబంధించి ఫిర్యాదు చేసిన వారు నంబర్ అధారంగా వారికి ఫోన్ చేయడం జరిగిందని పొగొట్టుకున్న మొబైల్స్‌ను సంబంధిత ధృవపత్రాలు పరిశీలించి జిల్లా ఎస్పీ చేతులమీదుగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయం నుండి ఫోన్ ద్వారా సమాచారం పొందిన వ్యక్తులు మాత్రం పోలీస్ కార్యాలయానికి రావాలని తెలిపారు.

## వచ్చే ఎన్నికల్లో మళ్లీ జగనన్ననే సీఎం చేసుకుందాం - ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



(మొదటి పేజీ తరువాయి)

ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ఎంపిపి చల్లా రాజశేఖర్‌రెడ్డి, వైసీపీ నాయకులు చల్లా సూర్యప్రకాష్‌రెడ్డి, నియోజకవర్గ వైసీపీ యువనాయకులు కాటసాని ఓబుల్‌రెడ్డి, వైసీపీ నాయకులు కాటసాని ప్రసాద్‌రెడ్డి, జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి జయచంద్రారెడ్డి, అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి, సహకార సొసైటీ చైర్మన్ చల్లా విజయ్‌భాస్కర్‌రెడ్డి, అవుకు పట్టణ సర్పంచ్ మంద గుర్రమ్మ, ఉపసర్పంచ్ చల్లా రఘునాథరెడ్డి, వైసీపీ నాయకులు దుగ్గిరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి, పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, చల్లా వి క్రాంత్‌రెడ్డి, ఉమ్మడి జిల్లా ఎంపిటిసిల సంఘం అధ్యక్షులు గోపవరం గోపాల్‌రెడ్డి, ఎం.రామిరెడ్డి, అయ్యపురెడ్డి, ఎన్ఆర్ఈజీఎస్ సభ్యుడు ముక్కమల్ల పుల్లారెడ్డి, మండల గ్రామ సచివాలయాల కన్వీనర్ తల్లం సుబ్రహ్మణ్యం, బలిజ సంఘం అధ్యక్షులు రామన్న, వెంకటేశ్వర్లు, గౌడ్, జునుంతల భాస్కర్‌రెడ్డి, కొండమనాయునిపల్లె నారాయణరెడ్డి, మద్దిలేటిగౌడ్, సాయినాథరెడ్డి, సుంకేసుల పార్థు, మూరబోయిన మనోహర్, కాశ్రెడ్డి రామేశ్వరరెడ్డి, చిన్నకంబగిరిస్వామి, గ్రామ సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు, గృహసారథులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పెసరవాయిలో జగనన్న సురక్ష

**- 502 మందికి వైద్యసేవలు - రాష్ట్ర వైద్యవిభాగ అధికార ప్రతినిధి పరిశీలన**



**గడివేముల, అక్టోబర్07, ప్రభాతవార్త ;** మండలంలోని పెసరవాయి గ్రామంలో శనివారంనాడు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు వైద్య బృందం ఏడు రకాల వైద్యసేవలను అందించింది. గ్రామ వైసీపీ నాయకుడు శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా పేద ప్రజలకు ఏడు రకాల వైద్యసేవలు అందజేస్తున్నామని, ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆరోగ్యం బాగుంటేనే మనమందరం బాగుంటామన్నారు. ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా 502 మందికి వైద్యసేవలు అందించినట్లు ఎంపీడీఓ శివమల్లేశ్వరప్ప తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్ర వైద్యవిభాగ అధికార ప్రతినిధి డాక్టర్ మహ్మద్‌రఫీ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శివమల్లేశ్వరప్ప, వైసీపీ నాయకులు నంద్యాల జిల్లా రైతువిభాగం అధ్యక్షుడు శిరుపా శ్రీనివాసరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, ఎల్లారెడ్డి, గ్రామ సర్పంచ్, వైద్యబృందం డాక్టర్ మొల్లా జబీన్, ఎంపీహెచ్ఓ మమేశ్వర్‌రెడ్డి, పీహెచ్ఎన్ఓ సర్వేశ్వరమ్మ, ఫార్మాసిస్టు హెల్త్ సూపర్‌వైజర్‌లు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## కర్నూలు మండల పరిధిలో జరుగుతున్న శౌర్యయాత్ర



**కర్నూలు విద్య, అక్టోబరు 7, ప్రభాతవార్త:** విశ్వహిందూపరిషత్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా విశ్వహిందూపరిషత్ బజరంగదళ్ అధ్వర్యంలో దేశవ్యాప్తంగా వీధి వీధికి గ్రామ గ్రామానికి శౌర్య జాగరణ యాత్ర పేరుతో కర్నూలు జిల్లా కేంద్రమైన కర్నూలు నగరంలో సెప్టెంబరు 30న ప్రారంభమైన నగర పరిధిలోని అన్ని కాలనీల్లో రథయాత్ర ముగించుకొని కర్నూలు మండల పరిధిలోని వెంకాయపల్లె, నందిపాడు, పసుపుల, గ్రామాలు తిరిగి సూదిరెడ్డి పల్లెలోని ప్రముఖ పారిశ్రామికవేత్త బివి సుబ్బారెడ్డి అధ్వర్యంలో స్వాగతించిన అనంతరం జరిగిన శౌర్య జాగరణయాత్ర సభకు ముఖ్యవక్తగా విచ్చేసిన విశ్వహిందూపరిషత్ రాష్ట్ర అధ్యక్షులు నందిరెడ్డి సాయిరెడ్డి మాట్లాడుతూ 80 శాతం మంది నివసించే కర్మభూమి, ధర్మభూమి అయిన భారతదేశంలో హిందూ సనాతన ధర్మంపై విఘరితమైన దాడులు జరుగుతున్నాయని దీనిని సమర్తవంతంగా ఎదుర్కొవడానికి హిందూ సమాజం సంఘటితం కావాలన్నారు. హిందూ ధర్మాన్ని, హిందూసమాజాన్ని తూలనాడితే తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొవాల్సి వస్తుందని హెచ్చరించారు. 1964లో ప్రారంభించిన విశ్వహిందూపరిషత్ 135 దేశాల్లో తన కార్యకలాపాలను నిర్వహిస్తుందని విశ్వహిందూ పరిషత్ 75 వేల గ్రామాల్లో గ్రామ సమితులను నిర్మాణం చేసి 35వేల సత్సంగాల మాధ్యమంగా 20 లక్షల మంది సభ్యులతో 7 వేల మంది పూర్తి సమయ కార్యకర్తలతో హిందూ సమాజం యొక్క సంస్కార సేవ సురక్షల కోసం జాతి సమైక్యత కోసం కృషిచేసు_ందన్నారు. కార్యక్రమంలో బజరంగదళ్ రాష్ట్ర కన్వీనర్ ప్రతాపరెడ్డి, విభాగ్ సేవా ప్రముఖ్ పిపి గురుమూర్తి శౌర్య, జాగరణయాత్ర నిధి ప్రముఖ్ నీలి నరసింహా, కర్నూలు జిల్లా స్వాగత సమితి కార్యదర్శి కాళింగ భాను ప్రకాష్, రథయాత్ర నిర్వహణ ప్రముఖ్ రాజేష్, సురక్ష ప్రముఖ్ శివశంకర్, ప్రసార-ప్రచార ప్రముఖ్ రామకృష్ణ, ఈపూరి నాగరాజు, బోయ నాగరాజు, సురేష్, గణేష్, హరి, బా.జా.పా నాయకులు కల్లూరి నాగరాజు, చల్లా దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు రక్ష



**ఆస్పరి, అక్టోబరు 7, ప్రభాతవార్త :** జగనన్న ఆరోగ్య సురక్ష నిరుపేదలకు రక్ష అని సర్పంచ్ వెంకటేష్, డాక్టర్ రఘురామ్‌రెడ్డిలు అన్నారు. శనివారం మండల పరిధిలోని బిణిగేరి గ్రామంలో సర్పంచ్ వెంకటేష్ అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ప్రజల ఆరోగ్య పరిరక్షణ చర్యలు చేపట్టలేదన్నారు. గ్రామీణ స్థాయిలో ఉండే సామాన్య ప్రజలకు వచ్చే పలురకాల జబ్బులకు అక్కడ సరైన వైద్యం అందక అనేక ఇబ్బందులు పడేవారన్నారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి పేదవాడికి ఆరోగ్యం సక్రమంగా ఉండేవిధంగా చేయాలనే ఉద్దేశ్యంతోనే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. డాక్టర్లు కల్పన, దుర్గాభాయి, బాలసిద్దార్థలు ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి హాజరై రోగులకు వివిధ పరీక్షలు నిర్వహించి చికిత్సలు అందచేశారన్నారు. రోగులకు రక్తపరీక్షలు తీసి షుగర్, బిపి, కంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రతిఒక్కరు తమ ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు చికిత్స చేయించుకోవాలన్నారు. పేదప్రజలు ఆసుపత్రులకు వెళ్లాలంటే వేలాది రూపాయలు డబ్బును ఖర్చు పెట్టలేక ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. దీనిని గమనించిన సిఎం జగన్ ఆరోగ్యశ్రీ కింద జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టి డబ్బులు లేకుండ ప్రభుత్వమే ఖర్చు భరిస్తూ ఉచితంగా రోగులకు వైద్యం అందిస్తున్నారన్నారు. కావున ప్రతిఒక్కరు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగముని, విఆర్ఓ మహదేవి, వైసిపి నాయకులు వెంకటేష్, భీమన్న, సచివాలయ సిబ్బంది, వాలంటరీలు, అంగన్‌వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేదప్రజలకు వరం జగనన్న ఆరోగ్యసురక్ష క్యాంపు



**పాములపాడు రూరల్, అక్టోబరు7, ప్రభాతవార్త :** పేదప్రజలకు వరం జగనన్న ఆరోగ్యసురక్ష క్యాంపు అని ఎంఎల్‌ఏ తొగూరు ఆర్థర్ అన్నారు. మండల పరిధిలోని వేంపెంట గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును ఎంఎల్‌ఏ ప్రారంభించారు. శనివారం వేంపెంట గ్రామంలో పర్యటించిన ఎంఎల్‌ఏ ఇంటింటికి వెళ్లి ప్రజల ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. ఎంఎల్‌ఏ మాట్లాడుతూ వైయస్ ఆర్ ఆరోగ్యశ్రీ పథకం కింద ప్రయివేట్ వైద్యశాలలో ఉచిత వైద్యసేవలు అందిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో ఉన్న పేద వారికి అన్ని రకాల మందులు ఉచితంగా ఇస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్యమే మహాభాగ్యమని ప్రతి ఒక్కరు ఆరోగ్యవంతులుగా ఉండాలని ఎంఎల్‌ఏ ఆకాంక్షించారు. కార్యక్రమంలో వేంపెంట గ్రామసర్పంచ్ మాణిక్యమ్మ, రాష్ట్రవడ్డెర కార్పొరేషన్ డైరక్టర్ రామసుబ్బయ్య, వైస్ ఎంపిపి బండ్లమూరి వెంకటేశ్వరావు, ఎంటిసి నాగలక్ష్మి, ఉపసర్పంచ్ ప్రభాకర్, కో- ఆప్టెడ్ మెంబరు ముర్తుజావలి, ఇస్కాల సర్పంచ్ మౌలాలి, మండల వైకాపా నాయకులు ముడియాల వెంకటరమణారెడ్డి, సాయికృష్ణ, వైకపా నాయకులు నెమలి రమణారెడ్డి, గంటా రమేష్, మధు, పీరయ్య, శెట్టి శివలింగం, మురహరి రాజన్న, అంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయం - ఎమ్మెల్యే కాటసాని



**బనగానపల్లె, అక్టోబర్7, ప్రభాతవార్త:** పేదల ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయమని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. శనివారం బనగానపల్లె పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో 3వ సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వం అందిస్తున్న వైద్యసేవలను ప్రజలను స్వయంగా అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం వైద్యరంగానికి పెద్దపీట వేయడం జరిగిందని అందులో భాగంగానే నాడునేడు ద్వారా ప్రభుత్వ వైద్యశాలలకు మహర్ధశ కల్పించడం జరిగిందని అంతేకాకుండా రాష్ట్రంలో ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని జగనన్న సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ప్రజల ఆరోగ్యాలను మెరుగుపరచడానికి ఇలాంటి వైద్యసేవ కార్యక్రమాలు చాలా ఉపయోగపడతాయని వీటిని బనగానపల్లె నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి ఏ.శివరామయ్య, గ్రామ పంచాయతీ ఈవో ఖలీల్, టంగుటూరి పీహెచ్‌సీ వైద్యాధికారి సోహేల్ బాబు, పలుకూరు వైద్యాధికారిణి లక్ష్మి, వైద్యులు శ్రీనివాసరెడ్డి, ఓ.లలిత, పార్టీ ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి, 6వ వార్డు మెంబర్ కుమ్మరి సురేష్, పట్టణ ప్రజలు, ఆశావర్కర్లు, ఏఎన్‌ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న శిల్పా భువనేశ్వర్‌రెడ్డి




**మహానంది, అక్టోబరు 7, ప్రభాతవార్త:** మహానంది క్షేత్రంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను శ్రీశైలం నియోజకవర్గ సమన్వకర్త శిల్పా భువనేశ్వర్‌రెడ్డి శనివారం పరిశీలించారు. ముందుగా స్వామి అమ్మవార్లను దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను ఆలయ ఇఓ చంద్రశేఖర్‌రెడ్డితో కలిసి పనులను పరిశీలించారు. గత కొన్ని రోజులుగా మహానంది క్షేత్రంలో కోనేరులో స్నానం అచరించే మహిళా భక్తులకు దుస్తులు మార్చుకోవడానికి నూతనంగా సుమారు 20 గదులు దాతల సహకారంతో చింతకుంట వెంకటసుబ్బారావు త్వరలోనే పనులు ప్రారంభించనున్నట్లు ఆలయ ఈఓ తెలిపారు. ఈకార్యక్రమంలో ధర్మకర్త గంగిశెట్టి మల్లిఖార్జున, ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రతి ఒక్కరికి ఆరోగ్యం - పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి



**వెల్దుర్తి, అక్టోబర్7, ప్రభాతవార్త :** జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రతి ఒక్కరికి ఆరోగ్యం అని పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అన్నారు. మండలంలోని రామళ్లకోట జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో శనివారం వైద్యుల బృందంతో కలిసి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం (హెల్త్‌క్యాంపు)నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే శ్రీదేవి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యేతో పాటు మండల ప్రత్యేక అధికారి, ఎస్సీ కార్పొరేషన్ జిల్లా ఈడి శ్రీనివాసకుమార్, తహశీల్దార్ శివరాముడు, ఎంపిడిఓ శ్రీనివాసరావు, సచివాలయం గృహసారథుల మండల కన్వీనర్ దేశాయ్ సమీర్‌కుమార్‌రెడ్డి రామళ్లకోటకు చేరుకున్నారు. గ్రామ సర్పంచ్ నిర్మల, వైకాపా నాయకులు మాధవస్వామి, రాధాక్రిష్ణారెడ్డి, మాజీ ఎంపిటిసి క్రిష్ణారెడ్డి, శ్రీనివాసులు, మాలిక్‌బాషలు ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. ఎమ్మెల్యే వైద్యశిబిరాన్ని పరిశీలించి రోగులతో మాట్లాడారు. వందల మందికి వైద్యపరీక్షలు నిర్వహించి, తగు చికిత్సలు చేశారు. మందులను ఎమ్మెల్యే శ్రీదేవి చేతుల మీదుగా రోగులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పౌష్టికాహారం స్టాల్స్‌ను ఎమ్మెల్యే తిలకించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐదు దశల్లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని వైకాపా ప్రభుత్వం చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, ఎమ్ఎల్‌హెచ్‌పీలు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఆరోగ్య, ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

